క్లుప్తంగా

ఆర్థికసాయం


చెక్కు అందజేస్తున్న అసోసియేషన్ నాయకులు

ఖమ్మంఅర్బన్: నగరంలో మెకానిక్ కుటుంబానికి మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూ.10 వేల ఆర్థికసాయాన్ని సోమవారం అసోసియేషన్ అధ్యక్షుడు వంగా కొండలరావు అందించారు. అసోసియేషన్‌లో సభ్యత్వం ఉన్న వారికి ఆడపిల్ల జన్మిస్తే యూనియన్ ద్వారా రూ.10 వేలను ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నట్లు కొండలరావు తెలిపారు. ఈ మేరకు మెకానిక్ రంగు మహేష్ సునీత దంపతులకు ఆడపిల్ల జన్మించగా చెక్‌ను అందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెకానిక్‌లు శివ రామ్ కృష్ణ, మురళి, రమేష్, శ్రీను, బ్రహ్మం, గంగరాజు, హరి, శేషు, అనిల్, రవి, సుభాని, వెంకట్, చారి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి

కామేపల్లి: మండలంలోని గోవింద్రాల పంచాయతీలో కార్మికుడిగా పని చేస్తున్న బానోత్ చందర్ మృతి చెందగా కార్మికుల ఆధ్వర్యాన రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. శేషయ్య, మల్లిఖార్జున్, వెంకటేష్, వంశీ, బద్యా, శంకర్, సురేష్, కుమార్ పాల్గొన్నారు.

బంజారా భాష అభివృద్ధిపై దృష్టి సారించాలి

ఖమ్మంఅర్బన్: బంజారాల భాష గోర్ బోలి అభివృద్ధిపై సాహితీవేత్తలు దృష్టి సారించాలని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ రామ్మూర్తినాయక్, రాష్ట్ర కార్యదర్శులు బానోత్ బన్శీనాయక్, కేతావత్ సోములాల్ ఒక ప్రకటనలో కోరారు. భాషాభివృద్ధికి ఉన్న అవకాశాలపై అధ్యయనం చేయాలని, తద్వారా ఆధునికీరణ పేరిట జరుగుతున్న మార్పులను అడ్డుకోవాలని సూచించారు. ఇందుకోసం ప్రభుత్వంతో పాటు కుల సంఘాలు, సాహితీవేత్తలు తోడ్పాటునందించి, ప్రభుత్వం గిరిజన సాహిత్య అధ్యయన కేంద్రం ఏర్పాటు చేసేలా సహకరించాలని కోరారు.

ధరలను నియంత్రించాలి

ఖమ్మంమయూరిసెంటర్: నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు వెంటనే తగ్గించాలని, మార్కెట్‌లో జరిగే దళారుల నుంచి ప్రజలను రక్షించాలని సీపీఐ నాయకులు సోమవారం మార్కెట్ అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహ్మద్‌సలాం మాట్లాడుతూ పెరిగిన ధరలతో సామాన్యులు ఒక పూట భోజనం చేసే పరిస్థితి లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు యానాలి సాంబాశివారెడ్డి, శశిధర్, జ్వాలా నర్సింహారావు, సత్యనారాయణ, అశోక్, సురేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుక్కుపోయిన వాహనాలు

ఖమ్మంమయూరిసెంటర్: డంపింగ్ యార్డ్‌లో సరైన రోడ్డు లేకపోవడంతో చెత్త వేసేందుకు వెళ్లిన వాహనాలు వాహనాలు ఇరుక్కుపోయాయి. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి డంపింగ్ యార్డ్‌లో బురద పేరుకుపోగా, చెత్త లోడ్‌తో వెళ్తున్న వాహనాలు మధ్యలోనే చిక్కుకుపోయాయి. దీంతో వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బంది పడ్డారు. రహదారి సక్రమంగా లేకుండా యార్డ్‌లో వాహనాలను నడపడం నరకప్రాయంగా మారిందని డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	మనమే
వినోద	హరోంహర
సాయిరాం	ఓఎంజీ,
	సీతాకల్యాణ వైభోగమే
ఆదిత్య	నింద
శ్రీనివాస	మహారాజ

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	72	బచ్చలికూర	4 20
వంకాయ	56		
బెండకాయ	38	పాలకూర	3 20
పచ్చిమిర్చి	40		
కాకర	56	చుక్కకూర	3 20
బీర	58		
దొండ	24	తోటకూర	4 20
పొట్లకాయ	60		
చిక్కుడు	78	గోంగూర	4 20
గోరుచిక్కుడు	68		
క్యాబేజీ	40	మెంతికూర	3 20
క్యాలీఫ్లవర్	30		
ఆలుగడ్డ	40	కొత్తిమీర	1 50
చామగడ్డ	48		
క్యారెట్	56	పుదీన	1 30
క్యాప్సికం	90		

-ఖమ్మం వ్యవసాయం

జంక్షన్‌లో జామ్..


ప్రమాదకరంగా ఉన్న యూ టర్న్

ప్రమాదకరంగా వీ.వీ.పాలెం ప్రధాన రోడ్డు జంక్షన్

- యూటర్న్‌లో అడ్డదిడ్డంగా రాకపోకలు
- నిత్యకృత్యమైన ప్రమాదాలు
- స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేయాలంటున్న స్థానికులు

రఘునాథపాలెం: కలెక్టరేట్ సముదాయం వచ్చిందని ఆనందం ఒక వైపు, రద్దీ పెరగడంతో ప్రధాన రోడ్డు జంక్షన్‌లో ప్రమాదకరంగా మారి నిత్యం ప్రమాదాలు జరుగుతుండడంతో ఎప్పుడేం జరుగుతోందన్న భయం ఇంకో వైపు రఘునాథపాలెం మండలంలోని వీ.వీ.పాలెం గ్రామస్తులను వెంటాడుతోంది. గ్రామ సెంటర్లో అర కిలోమీటర్ పరిధిలో ప్రధాన రోడ్డులో మూడు యూ టర్న్‌లు ఉండటంతో వాహనదారులు అడ్డదిడ్డంగా రాకపోకలు సాగిస్తున్నారు. కలెక్టరేట్ సముదాయంకు ఒక యూటర్న్, వీ.వీ.పాలెం గ్రామంలోకి వెళ్లడానికి ఒక యూటర్న్, చింతకాని మండలం కొదుమూరి రోడ్డు వైపు వెళ్లడానికి ఒక యూటర్న్ ఉంది. మరోవైపు గ్రామంలోకి వెళ్లడానికి ఆర్చి ఉన్న ప్రధాన రోడ్డుకు ఇరు వైపుల అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడం పెద్ద సమస్యగా ఉంది. అధికారులు తమ బాధలను అలకించి స్పీడు బ్రేకర్లు ఏర్పాటు చేసి ప్రమాదాల సంఖ్యను తగ్గించాలని కోరుతున్నారు.

నిత్యం రద్దీగా రహదారి..

నిత్యం కలెక్టరేట్‌కు వివిధ పనుల నిమిత్తం వచ్చే వారు. వారి వాహనాలు రద్దీతోపాటు, రాష్ట్రీయ రహదారిగా ఉన్న ఖమ్మం– వైరా ప్రధాన రోడ్డు మార్గం కావడంతో నిత్యం వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. హై స్పీడు వేగంలో వాహనాలు సైతం పరుగులు పెడుతుంటాయి. ఇలాంటి పరిస్థితి నేపథ్యంలో ప్రధాన సెంటర్‌లో స్పీడుని నియంత్రించే విధంగా చర్యలు తీసుకోకపోతే పెను ప్రమాద బారిన పడాల్సి వస్తుందంటున్నారు.

ఇటీవల కొదుమూరి యూ టర్న్ వద్ద ఒక ఉపాధ్యాయుడిని కారు ఢీకొన్న ప్రమాదంలో మృతి చెందిన ఘటన, లారీ కారును ఢీ కొన్న ఘటనలు తరుచూ నమోదవుతూనే ఉన్నాయి. పైగా వీవీపాలెం గ్రామంలో వెళ్లడానికి ప్రధాన రోడ్డును ఆనుకుని టూ వీలర్లు, ఆటోలు అన్ని అక్కడ అడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు. దీంతో రోడ్డు క్రాస్ చేసే వారికి చాలా


ఆర్చి వద్ద వాహనాల రద్దీ

ఇబ్బందిగా ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తమ బాధలు, భయంను గుర్తించి ప్రమాదాల నివారణ, వాహనాల వేగ నియంత్రణకు తగు చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. ప్రస్తుతం వేసిన స్పీడు బ్రేకర్లు వల్ల ఉపయోగం లేకపోవడంతో వాహనాల వేగం తగ్గకుండా వెళ్లడంతో వాహనాలు దెబ్బతింటున్నాయి తప్పా వేగం నియంత్రణ మాత్రం జరగడం లేదంటున్నారు.

స్పీడు బ్రేకర్ల ఎత్తు పెంచాలి



ప్రధాన రోడ్డులో ఏర్పాటు చేసిన స్పీడు బ్రేకర్లు వల్ల పెద్ద ఉపయోగం లేకపోగా నష్టం ఎక్కువగా ఉంది. బ్రేకర్లు ఎత్తు పెంచి వేగం నియంత్రించాలి. ఆర్చికి ఇరువైపుల వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలి. సాధ్యమైతే సెంటర్‌లో ఉన్న యూటర్న్ రద్దు చేస్తే కొంతమేర రక్షణగా ఉంటుంది.

– మరింగంటి భార్గవాచార్యులు, వీ.వీ.పాలెం

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి



గ్రామంలో రోడ్డు ప్రమాదాలు తరుచు చోటు చేసుకుంటున్నాయి. వాటి నివారణ కోసం తగు చర్యలు తీసుకోవాలి.స్పీడు బ్రేకర్లు ఏర్పాటుతో పాటు,ట్రాఫిక్ సిగ్నల్ బోర్డులు రేడియం స్టిక్కర్లు ఎక్కువగా ఏర్పాటు చేస్తే కొంతమేర మేలు జరుగుతుంది.

– కె.పుల్లారావు, వీ.వీ.పాలెం

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి



జిల్లా కలెక్టరేట్ సముదాయం నుండి వీవీపాలెం గ్రామం దాటే వరకు ప్రధాన రోడ్డులో ట్రాఫిక్ హెచ్చరికలు తెలిపే విధంగా బోర్డులను ఏర్పాటు చేయాలి. సాధ్యమైనంత మేర వాహనాలు మలుపులు తిరిగే జంక్షన్‌ల్లో పార్కింగ్ లేకుండా తగు చర్యలు తీసుకొంటే చాలా వరకు ప్రమాదాలు తగ్గుతాయి.

– గుండెమెడ నవీన్, వీ.వీ.పాలెం

జీఓ 10ని రద్దు చేయాలని ధర్నా


ధర్నా చేస్తున్న అంగన్‌వాడీలు

ఖమ్మంమయూరిసెంటర్: గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీఓ నంబర్ 10ని రద్దు చేసి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సీతామహాలక్ష్మి మాట్లాడుతూ... గత ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లకు లక్ష రూపాయలు, రూ.50 వేల చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ జీవో నెంబర్ 10 విడుదల చేసిందని, ఈ జీవోతో టీచర్లు, హెల్పర్లు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు ఎం.విజయకుమారి, ఎస్‌కె.హస్నాబీ, సునీత, శ్రీదేవి, మరియమ్మ, శివరంజని, ఆదిలక్ష్మి, ఝాన్సీ, రేవతి, శివజ్యోతి, గిరిజ పాల్గొన్నారు.

జాతీయ అథ్లెటిక్స్ టోర్నీకి ఇద్దరి ఎంపిక


అథ్లెట్లను అభినందిస్తున్న డీవైఎస్‌ఓ, కోచ్

ఖమ్మం స్పోర్ట్స్: ఇటీవల వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ చాటిన ఖమ్మం అథ్లెట్లు ఎ.గౌతమ్, ఎ.మైథిలి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 27నుంచి హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి సీనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో రాష్ట్ర జట్టు తరపున వీరిద్దరు ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను డీవైఎస్‌ఓ టి.సునీల్‌కుమార్‌రెడ్డి, అథ్లెటిక్స్ కోచ్ ఎం.డీ.గౌస్, అథ్లెటిక్స్ అసోసియేషన్ బాధ్యులు మందుల వెంకటేశ్వర్లు, ఎం.డీ.షఫీక్ అహ్మద్, ఎం.సుధాకర్ సోమవారం అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని టౌన్–2 సెక్షన్ 33/11 కేవీ రాపర్తినగర్ సబ్‌స్టేషన్ రాపర్తినగర్ 11 కేవీ ఫీడర్ ఫీడర్ పరిధిలో విద్యుత్‌లైన్లకు ఆటంకంగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా మంగళవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏడీఈ నాగార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో బీసీ కాలనీ, గాయత్రి నగర్, టీఎన్జీవోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని ఏడీఈ కోరారు.

పోస్టర్లు ఆవిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ఈనెల 30న హన్మకొండ పద్మాక్షి టెంపుల్ రోడ్ జయకృష్ణ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించే విశ్వసమాజం ఆవిర్భావ సభ పోస్టర్లను సోమవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ ఎదుట ఆవిష్కరించారు. తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు దరుసోజు రమేష్, సీనియర్ జర్నలిస్టు చిర్రా రవి, విజయ్, నరేంద్ర, శోభన్‌నాయక్, నాగేశ్వరరావు, సంతోష్ యాదవ్, పాగివెంకన్న, రాంబాబు, శ్రీనివాసరావు, ములక సురేష్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

రైతుకు నివాళి..


నివాళులర్పిస్తున్న తమ్మినేని, నాయకులు

ఖమ్మంరూరల్: మండలంలోని కాచిరాజుగూడెంకు చెందిన రైతు అద్దంకి పెద్ద వెంకన్న(60) విద్యుత్ షాక్‌తో మృతి చెందగా సోమవారం వెంకన్న మృతదేహాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకన్న కుటుంబానికి సీపీఎం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు పోతినేని సుదర్శన్‌రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు నంద్రప్రసాద్, పి.వెంకటరమణ, ఏ.తిరుమలయ్య, కారుమంచి గురువయ్య, పొన్నం మురళి, భాస్కర్, పాషా, ఏ.వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ


బియ్యం అందజేస్తున్న వెంకటేశ్వర్లు

రఘునాథపాలెం: మండలంలోని చిమ్మపుడికి చెందిన ఏపూరి వెంకయ్య కుటుంబానికి మాజీ ఉపసర్పంచ్, బీజేపీ నాయకుడు గుత్తా వెంకటేశ్వర్లు చేయూతనిచ్చారు. ఇటీవల వెంకయ్య మృతి చెందగా ఆయన కుటుంబానికి సోమవారం 50 కేజీలు బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండ్ల ముత్తయ్య, కాంపాటి రవి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రత పాటించాలి

తిరుమలాయపాలెం: పరిసరాలను పరిశుభ్రత పాటిస్తే, అనారోగ్య సమస్యల నుండి తప్పించుకోవచ్చని తిరుమలాయపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రామారావు అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వంటగది, డ్రెయినేజీ సౌకర్యాలు, తాగునీటి సరఫరాను పరిశీలించారు. స్పెషల్ ఆఫీసర్ రమాకుమారి, హెచ్‌ఈఓలు నరేష్, రామయ్య పాల్గొన్నారు.

రిటైర్డ్ హెచ్‌ఎంకు నివాళి

ఖమ్మంఅర్బన్: అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం ఇటికాల విశ్వనాథాచారి మృతదేహం వద్ద పలువురు నివాళులర్పించారు. ఖమ్మం గట్టయ్య సెంటర్‌లోని ఆయన ఇంటి వద్ద మేయర్ పి.నీరజ, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, పలువురు కార్పొరేటర్లు, ఉపాధ్యాయులు, చిమ్మపుడి గ్రామస్తులు నివాళులర్పించి కుటుంబీకులను పరామర్శించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

ఖమ్మంఅర్బన్: నగరంలోని 8వ డివిజన్‌లో మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సోమవారం కార్పొరేటర్ లకావత్ సైదులు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు అందించారు. ప్రభుత్వం ఇచ్చిన సదుపాయంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేడు 'రైతునేస్తం'

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం రైతువేదికలో ఉదయం 9:30 గంటలకు రైతునేస్తం కార్యక్రమం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి ఇంటూరి భాస్కరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు సకాలంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

గ్రామసభలతో సమస్యల పరిష్కారం

కూసుమంచి: గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి గ్రామ సభలను నిర్వహిస్తున్నామని, ఈ సభలతో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామని తహసీల్దార్ సురేష్‌కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని మల్లేపల్లి, గట్టుసింగారం, గైగోళ్లపల్లి, లాల్‌సింగ్ తండా, సంధ్యాతండా గ్రామాల్లో ఈ సభలను నిర్వహించారు. రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. పలు సమస్యలను ప్రజలు వివరించగా వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐలు రాము, లింగమూర్తి, సర్వేయర్ రవి, జూనియర్ అసిస్టెంట్లు రమేష్, నాగమణి, వెంకన్న, సత్యనారాయణ, ఉపేందర్, నరేందర్, వీఆర్ఏలు బాబు, రాము పాల్గొన్నారు.

అరకొర వర్షాలతో.. అంతంత మొలకలే


ఎదుళ్లచెరువులో సగం మేరా మొలకెత్తని విత్తనాలు

తిరుమలాయపాలెం: పొడి దుక్కుల్లో పత్తి విత్తనాలు నాటిన రైతులు అరకొర వర్షాలతో నష్టపోయారు. సమయానికే వర్షాలు వస్తాయనే ఆశతో విత్తనాలు నాటినా సగం మేర మాత్రమే విత్తనాలు మాత్రమే మొలకలు వచ్చాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మళ్లీ వర్షపు జల్లులు కురుస్తుండడంతో మొలకెత్తని వాటి స్థానంలో కొత్తగా విత్తనాలు నాటుతున్నారు. ఇప్పటికే ఓ దఫా నష్టపోయినందున ఇప్పుడైనా వర్షాలు అనుకూలిస్తాయా, లేదా అని ఆందోళన చెందుతున్నారు.

రుణమాఫీ చారిత్రక నిర్ణయం


పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఖమ్మంవన్‌టౌన్: తెలంగాణ ప్రభుత్వం రైతుల శ్రేయస్సుకు రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. రైతుకు రుణమాఫీ చేయాలని క్యాబినెట్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం నగరంలోని మంత్రి క్యాంపు ఆఫీస్‌లో సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ మేరకు క్షీరాభిషేకం చేసేందుకు నాయకులు పోటీపడగా పాత, కొత్త నాయకుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నాయకులు సాధు రమేష్‌రెడ్డి, వడ్డెబోయిన నర్సింహారావు, పుచ్చకాయల వీరభద్రం, మిక్కిలినేని నరేంద్ర, నాగండ్ల దీపక్‌చౌదరీ, తుపాకుల యలగొండల స్వామి, కార్పొరేటర్లు కమర్తపు మురళీ, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, కొత్తపల్లి నీరజ, పాలెపు వెంకటరమణ, మలీదు వెంకటేశ్వర్లు, మలీదు జగన్, లకావత్ సైదులునాయక్, పల్లెబోయిన చంద్రం, బొమ్మిడి శ్రీనివాస్, కమతం రామకృష్ణ, పాలకుర్తి నాగేశ్వరరావు, బాణాల లక్ష్మణ్, గజ్జెల వెంకన్న, మందడపు మనోహర్, అబ్దుల్ రషీద్, తాతా రఘురాం, కల్వకుంట్ల గోపాల్, వెంకటరమణ, గుంటుపల్లి శ్రీదేవి, మేదరమెట్ల స్వరూపరాణి తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా అనంతరం లబ్ధిదారులకు మేయర్ నీరజ కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. మురళీ, శెట్టి రంగారావు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్


కంటి పరీక్ష చేయించుకుంటున్న మేయర్ నీరజ

ఖమ్మంఅర్బన్: ఖమ్మం ఆరో డివిజన్‌లో సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యాన హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. మలక్‌పేటలోని యశోద ఆస్పత్రి, ఖమ్మం శరత్ మాక్సీవిజన్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రితో పాటు యాపిల్ దంత వైద్యశాల ఆధ్వర్యాన ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో స్థానికులకు బీపీ, షుగర్, కంటి, దంత వైద్యపరీక్షలు నిర్వహించి అవసరమైన ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని మేయర్ పి.నీరజ, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ నాయకుడు తుమ్మల యుగంధర్ ప్రారంభించిచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి కరుణ సైదబాబు, మందడపు మనోహర్‌తో పాటు నాయకులు యడవల్లి వీరయ్యగౌడ్, యల్లంపల్లి హన్మంతరావు, తాళ్లూరి రాము, చంద్ర శశికుమార్, గౌని రమేష్, తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర అధ్యయనంతో పరీక్షలు సులువు


విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న అరుణకుమారి

ఖమ్మం మామిళ్లగూడెం: పాఠ్యాంశాలకు చెందిన బోధనతోపాటు ఇతర పుస్తకాలను నిరంతరం అధ్యాయనం చేస్తే పోటీ పరీక్షలను సులువుగా రాణించవచ్చని మైనార్టీ గురుకులా ఆర్‌ఎల్ సీఎంజే అరుణకుమారి అన్నారు. గర్ల్స్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గతేడాది టెన్త్, ఇంటర్లలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినులను కమ్యూనిటీ మానిటరింగ్ ఆఫీసర్ వై.రాజశేఖర్‌తో కలిసి సోమవారం ఖమ్మం అజీజ్‌గల్లీలోని సంఘ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రణాళిక ప్రకారం సమయ పాలన పాటిస్తూ చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర సలహామండలి సభ్యులు సాదిక్ అహ్మద్, జిల్లా అధ్యక్షుడు జైనుల్ పాషా, మాజీ అధ్యక్షుడు ముజిబ్, అబ్దుల్ మల్లిక్, మహవీన్, నాజినీన్, షిమ్రా, ఆసిఫ్, సుమయ్య, సిరాజ్, హలీమా సతూనా, షిఫా నాహియ, ఫరీన తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలి


దుస్తులు పంపిణీ చేస్తున్న తహసీల్దార్

తిరుమలాయపాలెం: ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థినులు బాగా చదువుకుని ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని తహసీల్దార్ పి.వి రామకృష్ణ అన్నారు. సోమవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల హాస్టల్‌లో విద్యార్థులకు దుస్తులు, దుప్పట్లు, నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అన్ని సదుపాయాలు కల్పిస్తుందని, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని మంచి ప్రతిభ చాటాలన్నారు. ఈ సందర్భంగా హాస్టల్‌లోని 55 మంది విద్యార్థులకు అవసరమైన సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ సంక్షేమాధికారి పూలన్‌దేవి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి


మాట్లాడుతున్న అశోక్

ఖమ్మంమయూరిసెంటర్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఆవుల అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఖమ్మం జిల్లా జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ... 61 ఏళ్లు నిండిన కార్మికులను రిలీవ్ చేస్తూ ప్రభుత్వం నూతన ఉత్తర్వులు తీసుకొచ్చిందని, 20 సంవత్సరాలుగా పని చేసిన కార్మికులకు ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా తొలగించడం సరికాదన్నారు. తొలగించిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులను తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాధమ్మ మధుర, భారతమ్మ, కమలమ్మ, చిలకమ్మ, రాందాస్, జయ, కుమారి తదితరులు పాల్గొన్నారు.

వద్దిరాజుకు మాజీ ఎంపీ శుభాకాంక్షలు

ఖమ్మం మయూరిసెంటర్: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్‌గా నియమితులవడంపై మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆశీస్సులతో రెండోసారి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికవడంతో పాటు డిప్యూటీ లీడర్‌గా ఎంపికవడం అభినందనీయమని చెప్పారు. కాగా, మణుగూరు ప్రాంతానికి చెందిన జానపద కళాకారుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య మృతిపై మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మరో ప్రకటనలో సంతాపం ప్రకటించారు.

'డబుల్' ఇళ్లు పంపిణీ చేయాలి

కామేపల్లి: మండలంలోని ముచ్చర్ల, పింజరమడుగు గ్రామాల్లో నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్రూం ఇళ్లను వెంటనే నిరుపేదలకు పంపిణీ చేయాలని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ సంయుక్త మండల సహాయ కార్యదర్శి ఎన్‌వి రాకేష్ సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మించినప్పటికీ లబ్ధిదారులను గుర్తించి పంపిణీ చేయడంలో జాప్యం చేసిందని, దీంతో ఎంతో మంది నిరుపేదలు ఇళ్లు పంపిణీకి ఎదురు చూస్తున్నారన్నారు.

సీసీ రోడ్డుపైకి వరద..

- సెప్టిక్ ట్యాంకర్‌తో తొలగింపు


సెప్టిక్ ట్యాంకర్ ద్వారా నీరు తోడిస్తున్న దృశ్యం

ఖమ్మంఅర్బన్: సహజంగా గుంతలమయంగా మారిన మట్టి రోడ్లపై వర్షాకాలంలో నీరు నిలుస్తుంది. కానీ ఖమ్మం ఆరో డివిజన్‌లోని ఇల్లెందు మెయిన్ రోడ్డు నుంచి ప్రశాంత్ నగర్ వెళ్లే దారిలో సీసీ రోడ్డుపైనే నీరు చేరుతోంది. ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి రహదారిపై నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో మున్సిపల్ సెప్టిక్ ట్యాంకర్ ద్వారా నీటిని తొలగించారు. ఈ పనులను పరిశీలించిన కార్పొరేటర్ నాగండ్ల కోటి సమస్యను మేయర్ నీరజ దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై మున్సిపల్ ఇంజనీర్ ధరణి మాట్లాడుతూ ఒక వైపు రోడ్డు ఎత్తుగా ఉండడంతో సమస్య ఎదురైందని తెలిపారు.